

మెదక్ జిల్లాలో మహిళా పారిశ్రామికవాడ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం, మంత్రులు

Andhra Jyothy, March 29, 2013-03-29

# సమస్యను జూలైలోగా అధిగమిస్తాం

**మహిళా పారిశ్రామికవాడ శంకుస్థాపనలో సీఎం కిరణ్**

హైదరాబాద్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ సమస్య ఉందని.. దాన్ని జూలైలోగా అధిగమిస్తామని సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. గురువారం మెదక్ జిల్లాలో మహిళా పారిశ్రామికవాడ శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏటా 85 వేల మిలియన్ యూనిట్లు అవసరం ఉండగా 9వేల మిలియన్ యూనిట్ల కొరత ఏర్పడిందన్నారు. నీటి నుంచి, గ్యాస్ నుంచి 25% ఉత్పత్తి కావాల్సి ఉన్నా ఈ ఏడాది 14% మాత్రమే వచ్చిందని, దీంతో కొరత ఏర్పడిందని చెప్పారు. ఉత్తరాది గ్రిడ్‌తో మనకు అనుసంధానం లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. నాఫ్తా, ఆర్ఎస్ఎల్‌జీ నుంచి 500 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్ రూ.12 చొప్పున కొనుగోలు చేసి రైతులకు విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మహిళా పారిశ్రామికవాడ ఏర్పాటు చేస్తామని కిరణ్ ప్రకటించారు. మెదక్ జిల్లా నందిగామలో 'మహిళా పారిశ్రామిక హరితవాడ'కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. మహిళా పారిశ్రామికవేత్తలు స్థానికులకు ఉపాధి కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పటాన్‌చెరులో ఐదు ఎకరాల్లో రూ.2.10 కోట్లతో మినీ స్టేడియం నిర్మిస్తామన్నారు. ఎక్కువ పరిశ్రమలున్న ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు.



చిత్తూరుజిల్లాలో రూ.1500 కోట్లతో కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నామని, త్వరలో మోటారు బైక్ పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తామన్నారు. సమావేశంలో మంత్రులు గీతారెడ్డి, డీకే అరుణ, సునీతా లక్ష్మారెడ్డి, ప్రసాదకుమార్, రాజ్యసభ సభ్యుడు నంది ఎల్లయ్య, విప్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఆంధ్రప్రదేశ్ మహిళా పారిశ్రామికవేత్తల సంస్థ అధ్యక్షురాలు రమాదేవి, ఇక్రిశాట్ అధికారులు, పలువురు మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. కాగా, సభ నిర్వహణపై, నేతలను కూర్చోబెట్టిన తీరుపై పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తంచేశారు.

# జిల్లాల్లో పారిశ్రామికవాడలు

- ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా పొదుపు సంఘాలు
- ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి

ఈనాడు – సంగారెడ్డి

మహిళలను పారిశ్రామిక రంగంలో ప్రోత్సహించేందుకు ప్రతి జిల్లాలో పారిశ్రామిక (ఇండస్ట్రియల్) పార్కులు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఇందుకోసం తన నేతృత్వంలోనే టాస్క్‌ఫోర్స్‌ను త్వరలో ప్రకటిస్తానన్నారు. మెదక్ జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామలో రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తల సంస్థ 'ఎలీప్' ఆధ్వర్యంలో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో రూ.120 కోట్ల పెట్టుబడులతో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌కు గురువారం సీఎం శంకుస్థాపన చేశారు. 'రాష్ట్రంలో మహిళా పొదుపు ఉద్యమం ఓస్థాయికి చేరింది. 1.46 కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఐకేపీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలు పొందుతూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక మహిళలకు అవసరమైన భూములు కేటాయిస్తాం. నందిగామలో 190 మంది మహిళలు పరిశ్రమలు నెలకొల్పనున్నారు. సుమారు 12 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి' అని సీఎం పేర్కొన్నారు.



ఫ్లెక్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం, తదితరులు

**పెట్టుబడులకు అనువైన రాష్ట్రం:** రాజకీయ అనిశ్చితి నెలకొందనే ప్రచారం ఉన్నా.. పెట్టుబడులు పెట్టడానికి అనువైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని సీఎం కిరణ్ అన్నారు. తెలిపారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక 1.33 లోల కోట్ల పెట్టుబడులతో నెలకొల్పనున్న 69 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. వాటిలో ఇప్పటికే 23 పరిశ్రమలు ప్రారంభమయ్యాయని, త్వరలో మరికొన్ని రానున్నాయని చెప్పారు.

## ఇదీ సంగతి!




Eenadu march 30